కథ

# ఉపద్రష్ట కృష్ణప్రియ

# చిక్కా చిక్కా

"రేయ్ శంకరం! వు యార్ లక్కీ. నీకు చక్కగా నయమవుతుంది. నువ్వు మునుపటిలాగ హాయిగా నడవగలవు" వస్తూనే ఉత్సాహంగా అన్నాడు విష్ణు ప్రాణమిత్రుడు శంకరంతో. నేల మీద సుద్దముక్కతో గళ్లు గీసి నాలుగేళ్ల కొడుకుతో చింతపిక్కలు మధ్యకి పగులగొట్టిన బద్దలతో, అష్టాచెమ్మా ఆట ఆడుతున్న శంకరం, "కలేవన్నా వచ్చిందే మిత్రా?" అన్నాడు తాపీగా.

"కల కాదు నిజం."

"ఏమిటి ఏమైంది?" ఆత్రంగా అంది గాయత్రి.

"వదినగారూ! మా ఆఫీసులో ఒక ప్యూన్ ఈ మధ్యనే ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడు. మాటల మధ్యలో శంకరం ప్రసక్తి వచ్చింది. తప్పకుండా నయమవుతుందని గట్టిగా చెప్తున్నాడు" అన్నాడు విష్ణు.

"నీ కడుపు చల్లగా చల్లని వార్త తెచ్చావు. నా ఆయుష్షు కూడా పోసుకుని బతుకు" కళ్లు చెమర్చుతుండగా అంది తాయారమ్మ.

"ఎలా?" ఆరాగా అడిగాడు శంకరం.

"మరి నువ్వు 'కాదూ', 'కూడదు' అనకూడదు. మా మాట ఈ విషయంలో విని తీరాల్సిందే"

"విషయం చెప్పకుండా ఈ కండిషన్లేంటిరా?"

"ఏం లేదు. మరీ.. మరీ.. పావురం రక్తం చచ్చుబడిన అవయవాలకి రాస్తే తప్పక నయమవుతుందిట"

ఒక్క క్షణం ఎవరూ మాట్లాడలేదు.

శంకరమే ముందు తేరుకున్నాడు. చింతబద్దలు చేతిలోకి తీసుకుని పందెం వేసి "మూడు. గన్నుబాబూ! నప్పురా, నా కాయని" అంటూ ఆట కంటిన్యూ చేశాడు.

గాయత్రి మౌనంగా ఇంట్లోకి వెళ్లి చేటలో బియ్యం పోసుకు తెచ్చుకుంది.

మొహం వడలగా తాయారమ్మ "అవన్నీ మనం చూడగలమా నాయనా. మనమా నీచు తినేవాళ్లం కాదాయె" అంది.

"అది కాదు విష్ణు అన్నయ్యా. నేనూ ఇలాంటి నాటు వైద్యం గురించి విన్నాను గానీ, అదెంతవరకూ నిజమంటావు? అన్నయ్యకి అన్ని రకాల వైద్యాలూ చేయించి చివరికి ఫిజియోథెరపీలోకి వచ్చామన్న సంగతి నీకు తెలిసిందే కదా" అన్నాడు వాసు.

"అది ముఖ్యమైన వైద్యంగా నడుస్తూ ఉంటుంది. దీన్ని సైడువైద్యంగా చేయిస్తాం. వస్తే మన అదృష్టం కొద్దీ నడక వస్తుంది. లేదా? మనకేమీ నష్టం లేదుగా" అన్నాడు విష్ణు.

చివ్వున తలెత్తాడు శంకరం.

"అవునన్నయ్యా విష్ణు అన్నయ్య చెప్పిందీ నిజమే" వాసు వంత పలికాడు.

"అయినా అలాంటివి మనింట్లో ఎక్కడ చేయించుకోగలం?" మెత్తబడుతూ అంది తాయారమ్మ. అసలు ఆవిడే పెద్ద అడ్డంకు అవుతుంది అనుకున్న విష్ణుకి ఆవిడ అలా దిగి వచ్చేప్పటికి కొండంత బలం వచ్చింది.

"అదేవిటాంటీ అలాగనేసేరు. మీది లంకంత కొంప. బోలెడు పెరడు. పెరట్లో ఓ మూలకి చేయిస్తాము"

"సరే. పావురాలెక్కడ దొరుకుతాయి?"

"మీరు 'ఊ' అంటే చాలు అవన్నీ నే చూసుకుంటా. మా రామారావే రాస్తాడుట. బాగుపడితే తగిన బహుమానమే ఇస్తాం"

"అదెంత మాటరా విష్ణూ. ఇల్లు చక్కగా నడిపించే నా తండ్రి మంచం పట్టేడు. వాడేమన్నా ముసలాడా? ముతకవాడా? ఈ జబ్బు లక్షల్లో ఒకళ్లకి వస్తుందని డాక్టరుగారన్నారు. అంతా మా అదృష్టం" కళ్లనీళ్లు బొటబొటా కారుతుంటే అంది తాయారమ్మ.

గాయత్రి గబగబా లోపలికి వెళ్లిపోయింది.

"ఊరుకో అమ్మా ఊరుకో. అయితే నువ్వాపని మీద ఉండు విష్ణు అన్నా" అన్నాడు వాసు.

"వస్తారా శంకరం. వస్తానాంటీ, వాసూ బై" అంటూ వెళ్లిపోయాడు విష్ణు.

అందరి మనస్సుల్లోనూ ఒక చిన్న ఆశ మొలకెత్తింది.

మర్నాడు రామారావు వచ్చి నోట్లో చుట్ట ఓ వారగా పెట్టి, తాయారమ్మ ఇచ్చిన నీళ్లతో కాళ్లూ చేతులూ నోరూ కడుక్కుని రెండు చేతులూ వెనక్కి పెట్టుకుని వంగి కాస్సేపు శంకరం కాళ్లని చూశాడు.

"ఎన్నాళ్లయిందండీ?"

"రెండేళ్లు?"

"ఎల్లా?"

"ముందు జ్వరం వచ్చింది. ఏదో మామూలుదే అనుకున్నాం. ఆపైన మెల్లిమెల్లిగా కాళ్లు చచ్చుబడిపోయాయి. చాలా వైద్యాలే చేయించాం" అంది తాయారమ్మ.

కాళ్లు పట్టుకుని చూశాడు రామారావు. వేళ్లు పట్టి లాగాడు. గిచ్చాడు. "ఊ" అన్నాడు శంకరం కించిత్తు బాధగా.

"పర్లేదు. తప్పక నయమవుతాది" అంటూ తనతో కాళ్లు కట్టి తెచ్చిన రెండు పావురాళ్ని ఏదైనా పంజరంలో పెట్టడమో లేకపోతే కాలికి పెద్ద తాడేసి కట్టి, కిటికీ ఊచలకి కట్టడమో చెయ్యమని చెప్పి, ఓ వారం సుబ్బరంగా మేపేక ఓ మంచి రోజు చూసి వైద్యం చేస్తానన్నాడు. అవి బొద్దుగా, ముద్దుగా ఇటూ అటూ కదల లేక పడుతూ లేస్తూ ఉన్నాయి. గుర్ గుర్‌మంటూంటే గణేష్ కూడా "గుర్" అంటూ వాటి దగ్గరే కూర్చున్నాడు. అదీ ఇదీ చెప్పి విష్ణు, రామారావు వెళ్లిపోయారు.

దేవుడే దిగి వచ్చి జబ్బు తగ్గిపోతుందని చెప్పినంత ఆనందపడ్డారు అందరూ.

గాయత్రి అయితే మరీ సంబరపడింది. నడివయసులోనే భర్తకి ఇలాంటి జబ్బు చేయడం వల్ల ఆమె ఉదాసీనంగా మారిపోయింది. గణేష్ పుట్టిన ఏడాదిన్నరకి జబ్బు చేసింది శంకరానికి. మంచి ట్రీట్‌మెంటు ఇప్పించినా మామూలు మనిషి కాలేదు శంకరం.

నలుగురూ నాలుగు సలహాలిస్తుంటే, యునానీ వైద్యం వేపు వెళ్లేరు. యూనానీ వైద్యుడైతే తప్పక తగ్గుతుందని భరోసా ఇస్తూ వైద్యానికి ముందర చచ్చుబడ్డ కాళ్లతో ఉన్న కొందరు పేషెంట్ల ఫోటోలూ, వైద్యం పూర్తయ్యేక చక్కగా నిలబడ్డ వాళ్ల ఫోటోలూ బోలెడు చూపించాడు.


అందరికిలాగే వైద్యం మొదలుపెట్టే ముందు శంకరానికి కూడా ఫోటోలు తీశాడు.

వైద్యమంతా పూర్తయింది గానీ రెండో ఫోటో తీసే అవకాశమే రాలేదు.

ఎవరో హోమియో వైద్యమంటే అదీ మొదలుపెట్టేరు. అదీ ఫిజియోథెరపీ నడుస్తున్నాయిప్పుడు.

'ఎవరూ 'తగ్గదు' అని మాత్రం చెప్పడం లేదు. ఆశ కొద్దీ తామే ఒకదాని తరువాత ఒకటి చేయిస్తూనే ఉన్నారు. దీంతోనన్నా బాగైతే బాగుండును' అనుకుంది గాయత్రి.

"ఏ పుట్టలో ఏ పాముందో" ఆశగా అంది తాయారమ్మ. శంకరం ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా వైద్యం చేయించడానికి అందరూ ఆత్రంగా ఎదురుచూడసాగేరు. గాయత్రి నాలుగు వడ్ల గింజలు పావురాల



ముందర పడేసింది.

"దీని పేరేంటి?" గన్నుబాబు అడిగేడు.

ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు వాడిని.

మళ్లీ అడిగేడు గణేష్.

"ఛిక్ ఛిక్‌మని గింజలు తినేస్తోంది కదా. దీని పేరు చిక్కూ" అన్నాడు శంకరం.

"మరి దీని పేరో?"

"అది బిక్కుబిక్కుమని చూస్తూ కూర్చుంది కదా. దాని పేరూ బిక్కూ"

"భలే భలే చిక్కూ, బిక్కూ" చెప్పట్లు కొడుతూ వాటితో ఆడ సాగాడు గణేష్. వాసు పెద్ద పెద్ద తాళ్లతో ఒకవేపు ఒక కాలికి గట్టిగా ముడేసి, రెండో వేపు కిటికీకి కట్టేశాడు. దాంతో అవి స్వేచ్ఛగానూ ఉన్నాయి. బందీలుగానూ ఉన్నాయి. బయట ఒక చిన్న స్టూలు మీద అట్టపెట్టెలో పక్కపరచి పెట్టాడు. దానికి మూత కూడా ఉంది. ఆ డొక్కుకి రెండు మూడు చోట్ల కన్నాలు కూడా పెట్టాడు. ఓ 'ధాన్యం-కంకి' రెండు ముక్కలు చేసి నట్టింట్లోనూ, వాకిట్లోనూ వేలాడదీశాడు. వాటి రాక అందరికన్నా ఎక్కువ గణేష్‌కి ఆనందం కలిగించింది. వాడు, చేతిలో గింజలు పెట్టుకుంటాడు. అవి ఏరుకుంటూంటే గిచ్చినట్లైన అనుభూతికి వాడి ఒళ్లంతా గిలిగింతలు పెట్టినట్లనిపిస్తోం దేమో. కిలకిలా నవ్వుతాడు. నాలుగు రోజుల్లోనే అవి బాగా అలవాటైపోయాయి అందరికీ. ఒక్క నిద్రపోయినప్పుడు తప్పించి గణేష్ అయితే వాటిని వదలడమే లేదు. అవి కూడా వాడి భుజాల మీదో, తలమీదో, వాడి ముందో, వెనకో ఉంటూ మంచి నేస్తాలయిపోయాయి.

రామారావు 'ఆదివారం వస్తాదని' కబురు చెప్పాడు విష్ణు.

ఇంటిల్లిపాదీ ఆనందంగా ఆ రోజు కోసం ఎదురుచూ

దసాగేరు.

ఆదివారం తెల్లవారగట్ల శంకరం మూలుగుతూం డటం గాయత్రి దృష్టిలో పడింది.

గాభరాగా ఒళ్లు తడిమి చూసింది. చల్లగానే ఉంది.

కుదిపి కుదిపి "ఏమండీ... ఏమైంది?" అంది.

"ఊ... తలనొప్పి... రాత్రి నుంచీ తల పగలగొట్టే స్తుంది. భరించలేకుండా ఉన్నాను" అన్నాడు.

నూతిలోంచి మాట్లాడుతున్నట్లుంది అతడి గొంతు.

"అరెరె. లేపలేకపోయారా కాస్త కాఫీతో ఒక సారి డాన్ వేసుకుంటే తలనొప్పి తగ్గేదిగా, ఉండండి" అంటూ గబగబా ముఖం కదుక్కుని, ఇల్లు చిమ్మి, స్టౌ వెలిగించి, కాఫీ పెట్టి తెచ్చింది. సారిడాన్ ఇచ్చి "జాగ్రత్త. ఏదేనా అవసరం వస్తే పిలవండి" అని అంట్లు తోముకుందికి పెరట్లోకి వెళ్లిపోయింది.

'ఏ చిన్న బాధ వచ్చినా మూడంకె వేసి పడుకుం టారు. భగవాన్! తలనెప్పి తగ్గి ఆ వైద్యం జరగేట్టు చెయ్యి నాయనా' అనుకుంది మనసులో గాయత్రి.

రామారావు పదింటికే వచ్చేడు. కానీ శంకరం మాత్రం మూలుగుతూనే ఉన్నాడు.

"తలనెప్పిగా ఉంటే వైద్యం పనిచేస్తుందా?" అను మానంగా అడిగింది తాయారమ్మ.

రామారావు "ఏం పర్లేదమ్మా. దానికీ దీనికి సంబంధం లేదు" అన్నాడు.

"వద్దులే నాయనా. తలనెప్పి మీద పని చెయ్యదేమో నని నాకు డౌటు" అంది.

"అవును. అదే అనిపిస్తుంది నాకు కూడా" అన్నాడు వాసు.

వాళ్లు ఓ గంట తర్జనభర్జనలు పడి "వచ్చే వారం వస్తామ"ని చెప్పి అందరి దగ్గరా సెలవు తీసుకుని వెళ్లారు.

తాయారమ్మ సొంతిగంధం శంకరం నుదుటికి పట్టించి కాపడం కూడా పెట్టింది.

"ఎప్పుడూ లేనిది ఈ తలనెప్పేంట్రా నాయనా?" అని కళ్లనీళ్లు పెట్టుకుంటూ.

ఆ రోజు మధ్యాహ్నం ఎవరూ మెతుకు ముట్టలేదు. ఇంట్లో గణేషూ, చిక్కూ, బిక్కూ చేసే శబ్దాలు తప్ప, ఎవరూ నోరు విప్పి ఒక్క మాట మాట్లాడుకోలేదు. సాయంత్రానికి కొద్దిగా నిమ్మళించినట్లుంది. మూలుగు తగ్గింది. "నాయనా ఏదన్నా తినడమో, తాగడమో చెయ్యి. లేకపోతే మరీ ఎక్కువ అవుతుంది తలనెప్పి" అని బతిమాలింది తాయారమ్మ.

"కొంచెం కాఫీ ఇవ్వమ్మా" అన్నాడు శంకరం.

గాయత్రి చెంగున ఇంట్లోకెళ్లి కాఫీ చేసి తెచ్చిచ్చింది. అప్పటి నుంచీ అందరిలో కదలిక వచ్చినట్లయింది.

చెకచెకా రోజులు తిరిగి శనివారం రానే వచ్చేసింది. సాయంత్రం విష్ణు వచ్చి రామారావు దూరపు బంధువుకి బాగా లేదని, ఓ పది రోజులు సెలవు మీద వెళ్లాడనీ, అందువల్ల మర్నాడు వైద్యం చేయడం జరగదనీ చెప్పాడు. అందరికీ సడన్‌గా నీరసం వచ్చినట్లయింది.

"ఎందుకమ్మా మరీ ఇలా డీలా పడిపోతారు? అనుకున్న పని మరో పదిహేను రోజులు వాయిదా పడింది. అంతే కదా" అన్నాడు శంకరం ఉత్సాహంగా.

"మరే మరే" అన్నాడు విష్ణు.

రోజులు గడుస్తున్నాయి. పావు రాలు ఇదివరకన్నా ఏపుగా తయా రయి ముద్దుగా ఉన్నాయి. ఇల్లంతా తాడు అందినంత మేర స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. గణేష్ వాటి వెంటే గెంతుతూ, తుళ్లుతూ, ఎత్తుకుని ముద్దులాడుతూ, గింజలు జల్లుతూ చాలా బిజీగా ఉంటున్నాడు. శనివారం మళ్లీ వచ్చేసింది. రామారావు వచ్చేదనీ మర్నాడు పొద్దున్న తామిద్దరూ వస్తామని కబురు చెప్పాడు విష్ణు.

"ఈ మాటు ఏ అవాంతరాలూ లేకుండా పని గడిచి శంకరం బాగుపడితే కొండకి వస్తామని" వెంకన్న బాబుకు మొక్కుకున్నారు అత్తాకోడళ్లు.

రాత్రి నాలుగున్నరా అయిదవుతుంటే మెలకువ వచ్చింది గాయత్రికి. మచ్చకొండ మీంచి సూర్యుడు ధగ ధగలాడుతూ పైకి రాసాగేడు. 'ఏమిటీ? సూర్యోదయం ఇంత బాగుంటుందా?' అనుకుంది గాయత్రి.

రామారావు, విష్ణూ తెల్లారేప్పటికల్లా వచ్చేశారు. శంకరం ఆరోగ్యం బాగానే ఉంది. పెరట్లో వేపచెట్టు కింద ఓ కుర్చీ వేసి, శంకరాన్ని ఎత్తుకు తీసుకువెళ్లి కూర్చోపెట్టారు. రామారావు ఓ మూలకి పావురాళ్నీ, కత్తినీ పట్టికెళ్లేడు. గిన్నెడు ఎర్రటి రక్తం తెచ్చేడు.

ఆ కబురూ, ఈ కబురూ చెప్తూ కాలికి పట్టించి

## ముచ్చటగా మూడోసారి

రజనీకాంత్‌తో 'చంద్రముఖి'లో నటించడం ద్వారా వెలుగు లోకి వచ్చిన నయనతార ఆ తర్వాత రజనీ చిత్రం 'శివాజీ'లో ఐటమ్ నంబర్ చేసింది. ఈ రెండు సినిమాలూ హిట్లే. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా నయనతారకి రజనీ సరసన నటించే చాన్సు వచ్చినట్టుగా తెలుస్తోంది. రజనీకాంత్ హీరోగా తెలుగు తమిళ భాషల్లో వాసు దర్శకత్వంలో నిర్మాణం అవుతున్న తాజా చిత్రంలో ఓ నాయికగా నయనతారనే నటించే అవకాశాలు న్నాయని సినీవర్గాలు చెబుతున్నాయి.



మర్దనా చేస్తున్నట్లు రాస్తుంటే-"ఏమిటదీ... ఏదో అద్భుతంలాగ ఉందే" అంటూ శంకరం కాళ్లు ఎడాపెడా ఆడించి 'ఛక్'మని లేచి ఆసరా లేకుండా నిలబడ్డాడు.

"నే చెప్పలా నాకు తెలుసు ఇట్టానే జరుగుతాదని" అంటున్నాడు రామారావు గొప్పగా.

గాయత్రి ఆనందానికి అవధులే లేవనిపించింది.

అందరూ కలగాపులగంగా మాట్లాడేస్తున్నారు.

ఇంతలో ఎప్పుడు లేచాడో గణేష్ కెవ్వుమన్న కేక వినిపించింది.

"ఏమైంది నాన్నా" అంటూ దగ్గరకెళ్లింది గాయత్రి. అక్కడ పావురాల మొండేలున్నాయి.

"చిక్కూ.. బిక్కూ.. నాకు కావాలీ.. చిక్కూ బిక్కూ.. చిక్కూ...బిక్కూ..." అంటూ గుక్క తిప్పుకోకుండా ఏడుస్తున్నాడు.

"అది కాదురా కన్నా.. చూడు నాన్నకి ఎలా బాగైందో" అంటూ తాయారమ్మ, వాసూ, గణేష్‌ని అనునయించబోతే గింజుకుని మరీ ఏడవసాగేడు.

"పాలు తాగు. బిక్కూని తెస్తాను" అంటూ పాలగ్లాసిచ్చింది గాయత్రి.

"వద్దు. నాకు చిక్కూ, బిక్కూ రెండూ కావాలి" అంటూ ఒక్కసారి విదిలించాడు. గ్లాసు వెళ్లి గోలానికి తగిలి పెద్ద శబ్దం చేస్తూ కింద పడిపోయింది.

ఒళ్లంతా చమటలు పట్టేయగా మెళకువ వచ్చింది గాయత్రికి.

గుండె దడదడలాడసాగింది. గణేష్ గాయత్రి పీకను వాటేసుకుని నిద్రపోతున్నాడు.

'ఇదంతా కలా?' చమటలు తుడుచుకుంటూ మసక వెలుతుర్లోకి కళ్లు విప్పార్చి చూస్తూ అనుకుంది గాయత్రి.

వీధి తలుపులు బార్లా తీసున్నాయి. ఎవరో...కెవ్వున అరవబోయేదల్లా దేక్కుంటూ లోపలకి వస్తున్న శంకరాన్ని చూస్తూ "ఏమైందీ" అంది. విభ్రాంతిగా.

"ఏమీ లేదు. ఉక్కపోస్తున్నట్లుగా ఉండి కాసేపు వాకిట్లో కూర్చుని వచ్చాను"

"లేపలేకపోయారా" నొచ్చుకుంటూ అంది.

"పగలల్లా పనితో అలసిపోతున్నావు. ఆదమరచి నిద్రపోతున్న నిన్ను లేపబుద్ధి కాలేదు. నా గురించి చాలా బాధపడుతున్నావు" ప్రేమగా గాయత్రి తల నిమురుతూ ఆమెను దగ్గరకు తీసుకోగానే తెరలు తెరలుగా దుఃఖం పొంగింది గాయత్రికి.

"ఇష్. ఊరుకో. ఎవరైనా వింటే బాధపడతారు"

చాలా రోజులకి అతడు మనసు విప్పి అలాగ మాట్లాడేదనిపించింది ఆమెకి.

'జబ్బు చేశాక ఇలాగ అనునయంగా మాట్లాడడమే తగ్గిపోయింది' అనుకుందామె మనసులో.

ఆమెకి మళ్లీ వెంటనే నిద్రపట్టేసింది.

"అమ్మా పాలు కావాలి" అంటూ గణేష్ లేపడంతో మెళకువ వచ్చింది గాయత్రికి.

"అమ్మో... అప్పుడే ఆరయ్యిందే" అనుకుంటూ ఇల్లు తుడిచి, పాలు పదేస్తుంటే రామారావు, విష్ణు వచ్చేరు.

శంకరం ఆరోగ్యం బాగున్నందుకు అందరూ సంతోషించేరు.

పెరట్లో కుర్చీ వేసి శంకరాన్ని ఎత్తుకు తీసికెళ్లేరు.

"పావురాలేవి?" రామారావు అడిగేడు.

"ఇవాళింకా దొక్కు మూత తియ్యలేదు. అంధులోనే ఉన్నాయి" వంటింట్లోంచే అరిచింది గాయత్రి.

"లేవే. రాత్రి బాగా లోపల పెట్టావా వదినా. ఏవన్నా పట్టుకుపోయాయంటావా?" గాభరాగా అన్నాడు వాసు.

గభాలున బయటకు వచ్చింది గాయత్రి. ఖాళీగా ఉంది అట్టపెట్టి. శబ్దాలు వినిపిస్తున్నాయి. ఖాళీ తాళ్లు చేతబట్టుకుని "ఎక్కడా?" అని వెదికి చూస్తే వేప చెట్టు మీద చక్కగా కూర్చున్న పావురాలు కళ్లబడ్డాయి.

"అవిగో" అంది పీలగా.

''అ.. అక్కడికెలా వెళ్లాయి?" ఆశ్చర్యంగా అన్నాడు వాసు.

"నిద్ర మొహంది. మూళ్లేవన్నా విడిపోయాయా ఏమో, రాత్రి చూసుకుంది కాదు" కోపంగా విసుక్కుంది తాయారమ్మ.

విష్ణు, రామారావు ఆ రెండింటినీ ఎలా పట్టాలా అని చూస్తున్నారు. దేక్కుంటూ వచ్చాడు శంకరం. "ఇంత అశ్రద్ధ అయితే ఎలాగొదినా" విసుక్కున్నాడు వాసు.

"చూడు మీ ఆవిడ చేసిన నిర్వాకం. ఎన్నాళ్లై ఈ రోజు కోసం ఎదురుచూస్తున్నాం?" నిస్సహాయంగా అంది తాయారమ్మ, కోడల్ని విసుక్కుంటూ.

దుఃఖం పొంగగా ఏడ్చేసింది గాయత్రి.

"గాయత్రిని ఏమీ అనవద్దు. వాటిని నేనే వదిలేశాను" అన్నాడు తాపీగా శంకరం.

"పెళ్లాం మీద మరీ అంత ప్రేమ తగదు" అంది తాయారమ్మ.


"నీ మీద ఒట్టు. నిజం"

"నువ్వా? ఎందుకూ?" నమ్మలేనట్లు అందరూ ఒకేసారి అన్నారు.

"వాటిని చంపి రక్తం నా కాళ్లకి రాసినా నాకు నడక వస్తుందన్న గ్యారంటీ లేదు. అయినా నా నడక ఖరీదు రెండు మూగప్రాణాలే అయితే, అలా కోలుకోవడం నాకిష్టం లేదు"

ఆశ్చర్యంగా చూశారంతా.

గణేష్ "చిక్కూ..బిక్కూ.." అని అరుస్తూ ధాన్యం గింజలు విసురుతూంటే 'గుర్ గుర్'మని శబ్దం చేస్తూ, టపటపా రెక్కలు కొట్టుకుంటూ గణేష్ చుట్టూ తిరగసాగేయి, ఎంత గండం గడిచిందో తెలియని మూగజీవాలు చిక్కూ బిక్కూ.



## రూటు మారిస్తేనే నయం

'ఆనంద్' సినిమాతో అరంగేట్రం చేసిన కమలినీ ముఖర్జీ అందాలు తెరపై ఆరేయడంలో కాస్త వెనకబడే వుందని ఎవరైనా చెబుతారు కదా! అయితే ఈ గుడ్‌గాళ్ ఇమేజీతో అవకాశాలు చెప్పుకోదగినంతగా రావడం లేదని కాబోలు కాస్తయినా బెట్టు సడలించి 'పెళ్లయింది కానీ..' సినిమాలో కొంతలో కొంతయినా అందాల ప్రదర్శనకి రెడీ అయింది. అయితే ఈ సినిమా పరాజయాన్ని చవిచూసింది. కానీ రాబోయే 'గమ్యం' సినిమాలో మాత్రం ప్రేక్షకులకు గ్లామర్ విందునివ్వబోతోందిట కమలినీ. ఈ సినిమాతో అయినా కమర్షియల్ హీరోయిన్ అనే గుర్తింపు వచ్చి గిట్టుబాటవుతుందేమో అనేది ఆమె ఆలోచన.